పరిశోధన వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

మెదడు, వెన్నెముక లోపాలను నివారించడంలో పురోగతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రా మెడికల్ కాలేజీలోని న్యూరోసర్జరీ విభాగానికి చెందిన పరిశోధకుల బృందం ప్రఖ్యాతగాంచిన జాతీయ, అంతర్జాతీయ వైద్యులతో కలిసి స్పైనా బిఫిడా, ఆనెన్స్ ఫాలీ వంటి పుట్టుకతో వచ్చే తీవ్రమైన మెదడు, వెన్నెముక లోపాలను నివారించడంలో గొప్ప పురోగతిని సాధించిందని ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అదనపు వైద్య విద్య డైరెక్టర్ డాక్టర్ జి.బుచ్చిరాజు వెల్లడించారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఛాంబర్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ అధ్యయనం భారతదేశంలోనే మొట్టమొదటిదన్నారు. ఇది ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జర్నల్ అయినటువంటి 'జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ నెట్వర్క్ ఓపెన్'లో ప్రచురించబడిందని తెలియజేశారు. ఎవరైనా యాక్సెస్ చేయడానికి ఆన్‌లైన్‌లో ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. తమ అధ్యయనంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని నాలుగు గ్రామాలకు చెందిన పురుషులు, మహిళలు దాదాపు 1200 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ అధ్యయనాన్ని దేశ, విదేశాల నుంచి వచ్చిన నిపుణుల బృందం పర్యవేక్షించిందని వెల్లడించారు. పరిశోధనా కమిటీ కన్వీనర్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల న్యూరో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎంవి.విజయశేఖర్ పరిశోధన, అధ్యయన ప్రయత్నాల గురించి తెలియజేశారు. సమావేశంలో ప్రాజెక్ట్ సమన్వయకర్త కె.మధు నారాయణరావు (అనిల్) పాల్గొన్నారు.

ఏడులో మూడు

- పట్టుబడుతున్న జనసేన
- టిడిపి సీనియర్ నాయకుల్లో అసంతృప్తి
- బయటపడనున్న పొత్తు పోరు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి పొత్తుతో టిడిపి శ్రేణులు కలవరం చెందుతున్నాయి. బిజెపిపై వున్న వ్యతిరేకత టిడిపి విజయావకాశాలపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. మూడు పార్టీల పొత్తులో జిల్లాలో బిజెపి పోటీ చేసే అవకాశంలేనప్పటికీ జనసేన మాత్రం ఒక ఎంపీ, మరో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించాలని పట్టుబడుతోంది.

జిల్లాలో అనకాపల్లి పార్లమెంట్, అనకాపల్లి, చోడవరం, వి.మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట, యలమంచిలి, పెందుర్తి (పాక్షికం) నియోజకవర్గాలున్నాయి. వీటిలో ఇప్పటికే అనకాపల్లి జనసేన అభ్యర్థిగా కొణతాల రామకృష్ణను ఆ పార్టీ ప్రకటించింది. ఇంకా అనకాపల్లి ఎంపీ, యలమంచిలి, పెందుర్తి నియోజకవర్గాలను కేటాయించాలని జనసేన అడుగుతుండడంతో టిడిపి సీనియర్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. అనకాపల్లి ఎంపీ టికెట్ తన కుమారునికి కేటాయించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. దానికి ఆయన నిరాకరించారు. ఈ అసంతృప్తి ఆయనలో ఉండగానే స్థానికేతరుడైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు అనకాపల్లి ఎంపీగా పోటీచేస్తారన్న ఊహాగానాలు వెలువడ్డంతో ఈ అసంతృప్తి మరింత పెరిగింది. బలంగా వున్న టిడిపి నియోజకవర్గాలను జనసేనకు కట్టబెట్టడం పట్ల అధినేత తీరుపై నాయకులు అసంతృప్తితో వున్నారు.

పెందుర్తి నుంచి జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబును పోటీలో పెట్టాలని జనసేన భావిస్తోంది. దీంతో ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకున్న మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి అభ్యంతరం చెబుతున్నారు. పెందుర్తి టికెట్ తనకు ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. బండారుకు టిక్కెట్ ఇవ్వకుండా, పంచకర్లకు కేటాయిస్తే బండారు అనుచరులు సహకరించే పరిస్థితి ఉండకపోవచ్చని పలువురు చెబుతున్నారు. యలమంచిలి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రగఢ నాగేశ్వరరావుకు కాదని, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సుందరపు విజయకుమార్‌కు కేటాయిస్తే అక్కడ టిడిపి కార్యకర్తలు విజయకుమార్‌కు పనిచేసే అవకాశం తక్కువేనని చెప్పొచ్చు. ఏమైనా ప్రస్తుతానికి అంతర్లీనంగావున్న ఈ పొత్తుల కలహాల వ్యవహారం అభ్యర్థుల ప్రకటన తరువాత బహిర్గతంకానుంది.

మధురవాడ కొండ తవ్వకాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి : సిపిఎం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మధురవాడ సర్వే నెంబరు 427/1 సమీప ప్రాంత కొండ తవ్వకాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, కొండలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు శనివారం జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా మధురవాడ సర్వే నెంబరు 427/1 పరిధి పనోరమ హిల్స్ ప్రాంతంలో అదానీ డేటా సెంటరు కోసం కొంత భూమిని కేటాయించారన్నారు. ఈ కొండకు ఆనుకొని వున్న మరొక కొండ చుట్టూ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. తుపాన్లు, ప్రకృతి వైపరీత్యాల నుంచి విశాఖ ప్రజలను కాపాడటంలో కొండలు కీలకపాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. వీటిని ప్రభుత్వ, ప్రయివేటు వ్యక్తుల అవసరాల కోసం ధ్వంసం చేస్తున్నారన్నారు. ఈ చర్య రాబోవు కాలంలో అనేక విపత్తులకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిలువ నీడలేని పేదలు కొండ పరిసర ప్రాంతంలో నివాస స్థలం కోసం పాకలు వేస్తే ఆఘమేఘాల మీద తొలగిస్తున్నారని, కేసులు పెడుతున్నారని తెలిపారు. అధికారులను ఎవరైనా ప్రశ్నిస్తే పర్యావరణ రక్షణ కోసమే ఇదంతా చేస్తున్నామని చెబుతున్నారన్నారు. పేదలను నగరానికి దూరంగా తరలిస్తున్నారని తెలిపారు. తమ నివాసం కోసం ఉపాధిని వదులుకోవాలా, ఉపాధి కోసం నివాస స్థలాన్ని వదులు కోవాలా ? అన్న ఆందోళనలో పేదలు ఉన్నారన్నారు. పర్యావరణాన్ని, విపత్తుల నుంచి విశాఖ ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వమే కొండలను ధ్వంసం చేసి నిర్మాణాలు చేపట్టడం, ప్రయివేటు సంస్థలకు కేటాయించడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. కొద్దిమంది బడా వ్యక్తుల కోసం విశాఖ ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టడం అన్యాయమన్నారు. కనుక జిల్లా కలెక్టర్ వెంటనే కలుగజేసుకొని కొండలను రక్షించాలని, అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.

లాజరస్ పార్థివ దేహాన్ని ఎంసికి అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

భారత నాస్తిక సమాజం నేత లాజరస్ మృతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : భారత నాస్తిక సమాజం సీనియర్ నాయకులు సిహెచ్‌ఎఫ్.లాజరస్ (70) శనివారం ఉదయం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన విశాఖపట్నంలో భారత నాస్తిక సమాజం మొదటి శిక్షణ తరగతులు నిర్వహించారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం రెండు పుస్తకాలను రచించారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పనిచేశారు. లాజరస్ షిప్‌యార్డ్‌లో పనిచేసేవారు. అక్కడ వామపక్ష ఉద్యమాలతో పెనవేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన పార్థివ దేహాన్ని ఆంధ్ర మెడికల్ కాలేజ్ అనాటమీ డిపార్టుమెంట్‌కు విద్యార్థుల పరిశోధన నిమిత్తం సావిత్రిబాయి పూలే శరీర అవయవదాన సంఘం ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షులు వై.నూకరాజు, డి.విజ్ఞానాంద్, రాంప్రభు, షిప్‌యార్డు ఉద్యోగులు, బంధువులు, మిత్రులు, మురళీనగర్ వాకర్స్ క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

విశాఖకు మరో రెండు వందేభారత్

12న వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న మోడీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖకు రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. విశాఖపట్నం - పూరీ మధ్య ఒక వందే భారత్‌తో పాటు ప్రస్తుతం విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య ఉన్న వందేభారత్ రైలుకు అదనంగా సికింద్రాబాద్ - విశాఖపట్నం వందేభారత్ రైలును అదే మార్గంలో ప్రవేశపెట్టనున్నారు. ఈ రైళ్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 12న వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. వీటితో పాటు కొత్తవలస-కోరాపుట్ సెక్షన్లలోనూ, కోరాపుట్-రాయగడ లైన్లలోనూ రెండు డబ్లింగ్ ప్రాజెక్టులను, విజయనగరం-టిట్లాగఢ్ థర్డ్ లైన్ ప్రాజెక్ట్‌లో పూర్తి చేసిన వాటిని ప్రారంభించి జాతికి అంకితం ఇవ్వనున్నారు. ఇక తాజా రైళ్ల విషయానికొస్తే..

20841 పూరీ-విశాఖపట్నం వందే భారత్ వారానికి 6 రోజులు (శనివారం మినహా) పూరీలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి అదే రోజు 11.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. 20842 విశాఖపట్నం - పూరీ వందే భారత్ వారానికి 6 రోజులు (శనివారం మినహా) విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం 15.40 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 21.55 పూరీకి చేరుకుంటుంది. ఈ రైళ్ళు ఖుర్దా రోడ్, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం మీదుగా ప్రయాణిస్తాయి.

20707 సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి 6 రోజులు (గురువారం మినహా) ఉదయం 5.05 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం 13.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. 20708 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వారానికి 6 రోజులు (గురువారం మినహా) మధ్యాహ్నం 14.35 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి అదే రోజు రాత్రి 23.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట మీదుగా ప్రయాణిస్తాయి. అయితే ప్రారంభ రోజున ప్రధాన మంత్రి ఫ్లాగ్ ఆఫ్ చేసిన తర్వాత ఈ రైళ్లు ఓపెన్ పాత్ టైమింగ్‌తో నడుస్తాయి. రెగ్యులర్ రైళ్ళు ప్రారంభమయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.



కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాధర్‌ను సన్మానిస్తున్న ఆ పార్టీ నేతలు

15న బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీన విశాఖపట్నంలో జరుగు భారీ బహిరంగ సభలో ఉత్తరాంధ్ర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిసిసి అధికార ప్రతినిధి ఐఆర్.గంగాధర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎపిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం దేశంలోని భారీ పరిశ్రమలను దశలవారీగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపితో ప్రత్యక్షంగా పొత్తులకు దిగిన టిడిపి, జనసేనను, లోపాయికారి ఒప్పందం చేసుకున్న వైసిపిని ఓడించాలని, ఇండియా వేదిక పార్టీలను గెలిపించాలని కోరారు. అనంతరం గంగాధర్‌ని సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి సంతోష్, సనేడ గజాలు, భాస్కరరావు పూజారి నరసయ్య, శ్రీనివాసరావు, కొల్లి సత్యారావు పాల్గొన్నారు.

ఐదేళ్ల బడ్జెట్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదు బడ్జెట్లు సుమారు రూ.12 లక్షల కోట్లు పైబడి ప్రవేశ పెట్టారని, దీనిలో సంక్షేమ కార్యక్రమాల కోసం 2.36 లక్షల కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి జగన్ బహిరంగ సభల్లో చెబుతున్నారని, మిగిలిన రూ.10 లక్షల కోట్లు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం కోలుకోలేని విధంగా అప్పులు చేశారన్నారు. రాష్ట్ర సంపదను బ్యాంకులకు కుదువ పెట్టడం, కోటీశ్వరులకు అమ్మి వేయడం, ప్రశ్నించే వారిపై దాడులు అక్రమ కేసులు బనాయించి వేధించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సంపద సృష్టించడం చేతకాక అభివృద్ధిని గాలికి వదిలేస్తే ప్రజలు ఉప్పెనలా వైసీపీని సమాధి చేస్తారని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు కడిమిశెట్టి నర్సింగరావు, కొప్పులి జగన్, బోడి వెంకట్రావు, బొడ్డేడ మురళి పాల్గొన్నారు.

బోరుబావి ఏర్పాటుకు భూమి పూజ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో బోరు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ పెంటమ్మ, వార్డు మెంబర్ కాటపల్లి సృజన, కాలనీ వాసులు శనివారం భూమి పూజ చేశారు. గతంలో ఉన్న బోరు శిధిలావస్థకు చేరడంతో దాని స్థానంలో మరో బోరు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

భూమి పూజలో పాల్గొన్న సర్పంచ్ పెంటమ్మ తదితరులు

ఉత్తరాంధ్ర వాలీబాల్ టోర్నీ విజేత గాజువాక

ప్రజాశక్తి-అనకాపల్లి

మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని గవరపాలెం దిబ్బవీధి కొబ్బరి తోటలో గురు, శుక్రవారాలు రెండు రోజులు పాటు నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో గాజువాక జట్టు ప్రథమ స్థానం సాధించి విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానం ఆదిరెడ్డిపాలెం జట్టు, తృతీయ స్థానం అనకాపల్లి జట్టు, చతుర్ధ స్థానం గుల్లేపల్లి జట్టు సాధించాయి. విజేతలకు ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ పాటు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.15వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.6000, చతుర్ధ బహుమతిగా రూ.4000 అందించారు. ఈ సందర్భంగా జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు ఎల్లపు గోవిందను కాండ్రేగుల జగన్నాధరావు, జార్జ్ క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు సత్కరించారు. శ్రీగౌరీ వ్యాయామశాల అధ్యక్షుడు కొణతాల అప్పలనాయుడు క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు విల్లూరి ప్రసాద్, పెంటకోట చిన్న, దాడి ఈశ్వరరావు, భీసెట్టి శ్రీనివాసరావు, రాపేటి సీతారాం, రెఫరీలు మోహన్‌రావు గిరి తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

రసవత్తరంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- అచ్యుతాపురం

మండలంలోని మార్టూరు గ్రామంలో శ్రీ నూకంబిక అమ్మవారి జాతర సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. గ్రామంలో కెవి.రమణ బ్యాచ్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న పోటీలు శనివారం రెండవ రోజు కొనసాగాయి. శనివారం అనకాపల్లి జూనియర్, టయోటా జట్టు, జెడ్.చింతవా జట్లు రాణించాయి. క్రీడలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.12000, ద్వితీయ బహుమతి రూ.8000, తృతీయ బహుమతి రూ.6000 చొప్పున ఇవ్వనున్నట్లు నూకాంబిక ఉత్సవ కమిటీ సెక్రటరీ కె.వి రమణ తెలిపారు. క్రీడా పోటీలను మోహన్ రెడ్డి, వెంకటేష్, చిరంజీవి పర్యవేక్షించారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో సంస్కృతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పరవాడ : విశాఖపట్నంలోని గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్‌లో ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి 3వ సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు రెండు బంగారు, ఒక కాంస్య పతకాలు సాధించారు. ఎ.హర్షిత 64-67 కెజిఎస్ విభాగంలో బంగారు, జి.హర్షిత 55-58 కెజిఎస్ విభాగంలో బంగారు, ఆర్.రేవంత్ 67-70 కెజిఎస్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. బంగారు పతకాలు సాధించిన ఎ.హర్షిత, జి.హర్షితలు ఈ నెల 19 నుండి 25 వరకు ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా నగరంలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని స్కూల్ స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను పాఠశాల చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, శిక్షకులు కృష్ణవేణి, అన్నపూర్ణ అభినందనలు తెలిపారు.

పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి

మహిళలకు సన్మానం

ప్రజాశక్తి-కశింకోట : అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షులు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి, పలువురు మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలను సన్మానిస్తున్న భరత్‌కుమార్ తదితరులు

విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం ఇవే..

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చియ్యపేట మండలం గున్నంపూడి గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ శాఖ అధికారులు శనివారం పట్టుకున్నారు. గున్నెంపూడి రేషన్ డీలర్ భర్త రమేష్ అక్రమంగా బియ్యం వ్యాపారం చేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ అధికారి తిరుపతిరావు ఆధ్వర్యంలో శనివారం దాడి చేశారు. ఈ దాడిలో 5 టన్నుల 650 కేజీల బియ్యం పట్టుపడ్డాయి. ఆ బియ్యాన్ని రావికమతం పౌరసరఫరాల శాఖ గోదాముకు తరలించారు. బియ్యం అక్రముగా నిల్వ చేసిన రమేష్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లుగా విజిలెన్స్ అధికారులు తెలిపారు. రమేష్ గతంలో కూడా 6ఏ కేసులో ఉన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారు ఈశ్వరరావు పాల్గొన్నారు.

నేమాని మృతి



నేమాని వెంకటేశ్వరశర్మ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-కె.కోటపాడు : పలు దేశాలకు చెందిన పురాతన నాణేలను, కరెన్సీ నోట్లను సేకరించి ప్రదర్శన నిర్వహించే నేమాని వెంకటేశ్వరశర్మ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన శర్మ పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. మండలంలోని ఆర్‌వై అగ్రహారం గ్రామానికి చెందిన ఆయన పలుమార్లు గ్రంథాలయాల్లోనూ, ప్రత్యేక కార్యక్రమాల్లోనూ, ఉత్సవాల్లోనూ పలు దేశాలకు చెందిన నాణేలు కరెన్సీ నోట్లను ప్రదర్శించేవారు. స్వతహాగా ప్రకృతి ప్రేమికుడైన శర్మ తన ఇంటిని వివిధ రకాల పూల మొక్కలు, దేవతా విగ్రహాలతో నందనవనంగా తయారు చేశారు. బంధుమిత్రులు గ్రామస్తుల అశ్రునయనాల మధ్య శనివారం శర్మకు అంత్యక్రియలు నిర్వహించారు. నేమాని వెంకటేశ్వర శర్మకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

జగనన్న కాలనీ ఇళ్లపై వస్తున్న పుకార్లు నమ్మొద్దు

ప్రజాశక్తి-దేవరాపల్లి

దేవరాపల్లి మండల కేంద్రానికి సమీపంలో సర్వే నెంబర్ 20లోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను నిలుపుదల చేయండంటూ వస్తున్న పుకార్లలో వాస్తవం లేదని గృహ నిర్మాణశాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జగనన్న కాలనీలో దేవరాపల్లి గ్రామానికి చెందిన వారికి 276 ఇళ్లు మంజూరు చేశారని, ఇందులో సుమారుగా 100 ఇళ్లు పైబడి నిర్మాణ పనులు చేపట్టారని తెలిపారు. ఈ కట్టిన ఇళ్లలకు అన్ని స్టేజీల వారీగా బిల్లులు చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు కోడ్ సమీపిస్తున్న వేళ నిర్మాణ పనులు చేపట్టినా బిల్లు రావని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని వెల్లడించారు. లబ్ధిదారులు తప్పుడు సంకేతాలను విడిచిపెట్టి, ఇల్లు నిర్మించుకున్న వారికి తప్పక బిల్లులు చెల్లిస్తామని గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. తప్పుడు ప్రచారాలను, లబ్ధిదారులు నమ్మవద్దని హితవుపలికారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి- మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్లలోను, ఆలయాలు, వాణిజ్య సముదాయలు వద్ద తప్పకుండా సిసి కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని పోతిన మల్లయ్యపాలెం నేర విభాగపు ఎస్ఐ రంభా శ్రీనివాసరావు కోరారు. శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అపార్ట్‌మెంట్ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, చోరీలు, నేరాలు పట్ల అపార్టుమెంట్ వాసులు, ఆలయాల కమిటీ సభ్యులు, వాణిజ్య సముదాయం యజమానులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆపద వస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణకు సంబంధించి ఆధారాలు లభ్యమై కేసు ఛేదించడం సులువవుతుందన్నారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేస్‌బుక్ ఛాటింగ్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు ఒంటరిగా బజారుకు, బయటకు వెళ్లినప్పుడు చైన్ స్నాచింగ్ జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ అవగాహనా సదస్సులో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లి వీర్రాజును సత్కరిస్తున్న ఎంపీ ఎంవివి, దళిత సంఘాల నాయకులు

పిల్లి వీర్రాజుకు సత్కారం

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ జిల్లా వైసిపి ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పిల్లి వీర్రాజుకు ఆరిలోవ కాలనీ శివాజీనగర్ -2లో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లి వీర్రాజును ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, కార్పొరేటర్ కెల్ల సునీత, వివిధ ప్రజా, దళిత సంఘాల నాయకులు శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అన్ని వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాసరావు, మొల్లి అప్పారావు, కెల్ల సత్యనారాయన, శిరీష, బేత దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంట వేసే రైతులకు డ్రమ్ములు పంపిణీ చేస్తున్న ఎంపిపి రాంబాబు

జీవామృతం తయారీకి డ్రమ్ముల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం మండలం కొవ్వాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి కులాలకు చెందిన రైతులకు ద్రవ జీవామృతం, కసాయాలు తయారు చేయుటకు వీలుగా ఎస్‌సి కార్పొరేషన్ సమకూర్చిన డ్రమ్ములను ఎంపిపి రాంబాబు శనివారం పంపిణీచేశారు. కొత్త కొవ్వాడ, పాత కొవ్వాడ, బాందేవపురం, అనంతవరం, పెంట, గంధవరంలో ఎస్‌సి రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ అసోసియట్ శ్రీనివాస చక్రవర్తి, దేవిక, దుర్గారావు, విద్యాసాగర్, మీరాభి, కోట లక్ష్మి, అరుణ, మహేశ్వరి, కొవ్వాడ సర్పంచ్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ హత్యలో న్యాయం కోసం ర్యాలీ

ప్రజాశక్తి -పిఎం.పాలెం : మధురవాడ ఫొటోగ్రాఫర్ పోతిన సాయి హత్య విషయంలో న్యాయం జరగాలని కోరుతూ శనివారం సాయంత్రం మాతృశ్రీ బిల్డర్స్ అధినేత పోతిన శివ ఆధ్వర్యాన బక్కన్నపాలెం గ్రామ ప్రజలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బక్కన్నపాలెం గ్రామం నుంచి పిఎం.పాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ హత్యకు గురైన పోతిన సాయి తండ్రి ఆటో నడుపుతూ, తల్లి కూరగాయలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు కష్టపడి రూ.15 లక్షలతో సాయికి కెమెరాలు కొని ఇచ్చారని చెప్పారు. పని ఉందని సాయిని పిలిచి రావులపాలెం తీసుకువెళ్లి దుండగులు అతి

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బక్కన్నపాలెం గ్రామస్తులు

కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. హంతకులను కఠినంగా శిక్షించాలని, సాయి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి కుటుంబానికి సహాయం అందేలా చూడాలని కోరారు. పోతిన శివ మాట్లాడుతూ, రాష్ట్రంలో నేరాల సంఖ్య పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

క్రీడాకారిణికి రూ.10 వేలు సాయం

ప్రధానోపాధ్యాయులు ద్వారా చెక్కు అందుకుంటున్న జూడో క్రీడాకారిణి కీర్తి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్న తగరపువలసకు చెందిన పాలెపు కీర్తి న్యూఢిల్లీలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జరుగు జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైన క్రమంలో ఆమె ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా స్థానిక సన్ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ శనివారం రూ.10 వేలు సాయం చేశారు. జాతీయ స్థాయి జూడో పోటీలకు (70 కిలోల విభాగంలో) ఆమె ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలవాలని ఆయన ఆకాక్షించారు. ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్, పిఇటి అరుణ్‌కుమార్ ద్వారా రూ.10 వేలు చెక్కును ఆమె అందుకున్నారు.

సముద్ర స్నానాలకు పోటెత్తిన జనం

ప్రజాశక్తి -భీమునిపట్నం

మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రంతా జాగారం చేసిన భక్తులు శనివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు తండోపతండాలుగా బీచ్‌కు చేరుకుని స్నానాలు చేశారు. శాఖా గ్రంథాలయం వద్ద ఏటా మాదిరిగానే ప్రజాహిత బ్రహ్మ కుమారీలు ఏర్పాటుచేసిన జలోద్భవ శివలింగాన్ని, మహాశివలింగాన్ని, నందీశ్వర శివలింగాన్ని భక్తులు దర్శించుకున్నారు.

భీమిలి,ఆనందపురం, పద్మనాభం మండలాల నుంచే గాకుండా పక్కనే ఉన్న భోగాపురం మండలాల నుంచి కూడా ఆటోలు, కార్లు, క్యాబ్‌లు, బైక్‌లపై వచ్చి సముద్రంలో స్నానాలు చేశారు. అటు తిమ్మాపురం మొదలు భీమిలి బీచ్ ముఖ ద్వారం వరకు సముద్రంలో స్నానాలు చేశారు. వేల సంఖ్యలో ప్రజలు వచ్చారు.

ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టంగా భద్రతా చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముగ్గురు గజ ఈతగాళ్లను నియమించారు. మధురవాడ పోలీస్ సబ్ డివిజన్ ఎసిపి సునీల్

సముద్రంలో స్నానాలు చేస్తున్న ప్రజలు

పర్యవేక్షణలో భీమిలి,ఆనందపురం, సిఐలు, నలుగురు ఎస్సైలు, సుమారు 100 మంది సిఐఎస్ఎఫ్ పోలీసులు, మహిళా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా తాత్కాలికంగా రెండు చోట్ల సౌకర్యం కల్పించారు. 8 చోట్ల ప్రత్యేక కౌంటర్లు ద్వారా తాగు నీటి సదుపాయం కల్పించారు. జెడ్సీ కె.కనకమహా లక్ష్మి ఆధ్వర్యాన శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి మహాలక్ష్మినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు.

పలుచోట్ల అన్నదానాలు

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం : మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గుడిలోవ, సిర్లపాలెం, ముకుందపురం, పొడుగుపాలెం, జగన్నాధపురం, కనమాం తదితర గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఆయా కార్యక్రమాల్లో ముకుందపురం గ్రామ సర్పంచ్ కలిమి గంగరాజు, బంక సత్యనారాయణ, పినిశెట్టి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని వీకే.పాలెం, మద్ది, పద్మనాభం, తునివలస గ్రామాల్లో శివాలయాల వద్ద శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

11వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 11వ వార్డు రవీంద్రనగర్‌లో అభివృద్ధి పనులకు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జివిఎంసి నిధులు రూ.30 లక్షలతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే వార్డులో అనేక అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మంచినీటి సరఫరా, వీధి లైట్లు, శానిటరీపై మెరుగు పరచాలని ఆమెకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, స్థానిక సంఘం నాయకులు కట్టా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం :

మధురవాడ : రుషికొండ బీచ్ వద్ద సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు 8వ వార్డు జనసేన అధ్యక్షుడు శేఖర్ శీనుబాబు ఆధ్వర్యాన శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. జనసేన భీమిలి నియోజకవర్గం ఇంఛార్జి సందీప్ పంచకర్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు టిడిపి, జనసేన నాయకులు సీరం ధనరత్నం, సత్యనారాయణ, అనిల్, శివాజీ, సుంకర హరి, బలి వెంకటరావు, మల్లేష్, రాధాకృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

ఉక్కునగరం : మహాశివరాత్రి సందర్భంగా అప్పికొండలో భక్తులకు స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోరుతూ ఏటా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. అప్పికొండ దారిలో గల లక్ష్మీనగర్‌లోని కె.సత్యవతి ఇంటి వద్ద ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో సిఐటియు నాయకులు కె.సత్యవతి, వివి.రమణ, నమ్మి సోమునాయుడు, నమ్మి దేవుడు, ఎస్‌కె సఫీ, సంతోష్, వరలక్ష్మి, బడాబాబు, ఆదిరెడ్డి శ్రీను, చిన్నారులు పాల్గొన్నారు. 150 లీటర్ల పెరుగును మజ్జిగ చేసి పంపిణీ చేశారు. కార్యకర్తలకు సిఐటియు నాయకులు అభినందనలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న సిఐటియు నాయకులు

టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

డిఇఒ వెంకట లక్ష్మమ్మ

ప్రజాశక్తి-నక్కపల్లి: ఈనెల 18 నుండి 29వ తేదీ వరకు జరగనున్న టెన్త్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిఇఓ వెంకట లక్ష్మమ్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ, జిల్లాలో 21,756 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయ నున్నారన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVILJUDGE AT GAJUWAKA
I.P. 11/2023

Between:
Pothuluri Nooka Raju . . . Petitioner
And:
1. Lanka Arun Kumari
2. Pedda Appala Raju
3. Kayala Naga Raju
4. Vegi Papa Rao
5. Ponnada Venkata Rao
6. Boddapu Satya
7. Tangeti Lakshmi
8. Makka Ravi
9. Dammu Krishna Veni
10. Ravi Dhana Lakshmi
11. Jamusula Rambabu
12. Peela Manikyala Rao
13. Gokada Jagga Rao
14. Marisi Vara Prasad
15. Kolanti Nooka Ratnam
16. Jangam Kumari
17. Kirla Jaya
18. Vemuluri Chinnammalu
19. Yelleti Appa Rao
20. Kalapa Ravi
21. Damma Sattibabu
22. Yedla Lakshmi
23. Vijja Eswaramma
24. Challa Venkatamma
25. Ravi Lakshman Kumar
26. Adhikari Lakshman
27. Karanam Vinod
28. Siripurapu Satyavathi
29. Nagireddy Prasad
30. Chandu Ram
31. Bosetty Siva Lakshmi
32. Nallamalli Srinivasa Reddy
33. Monja Ganeswara Rao

. . . Respondents

NOTICE

To:
1st Respondent: Lanka Arun Kumar, S/o. late Babu Rao, D.No 49-12-5, Lalitha Nagar, Akkayyapalem, Visakhapatnam-530 016
2nd Respondent: Pedda Appala Raju, S/o Nooka Raju, Flat No 302, Sri Srinivasa Apartment, Padmavathi Nagar, 2nd street, Simhachalam, Visakhapatnamn-530 028
9th Respondent: Dammu Krishna Veni, W/o. Srinivasa Rao, D.No 6-72-33, Kunchamamba colony, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-530 026
16th Respondent: Jangam Kumari, W/o. Sivakota Tatababu, D.No 6-73-32, Kunchamamba colony, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-530 026
17th Respondent: Kirla Jaya, W/o.Gaesh, D.No 6-74-4, Kunchamamba Colony, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-530 026
23rd Respondent: Vijja Eswaramma, W/o. Kondala Rao, D.No 6-74-33, Kunchamamba colony, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-530 026
27th Respondent: Karanam Vinod, S/o. Chiranjeevi, D.No 6-76-23, Kunchamamba colony, Chinagantyada, Gajuwaka, Visakhapatnam-530 026

Please take notice that the above IP, which is filed against you and others for declaring the petitioner as an insolvent person, stands posted to **22-03-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 22-03-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)
KANDREGULA LEELA HARI PRASAD
Advocate, Gajuwaka
Visakhapatnam-26. Cell: 81432 72790

ఆలయాలు కిటకిట

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని దారమఠంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా భక్తులు శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఉత్తరవాహిని నదికి భక్తులు భారీగా తరలివచ్చారు. స్నానమాచరించిన అనంతరం బ్రహ్మలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తవాహిని వద్ద భక్తుల సందడి నెలకొంది.

కె.కోటపాడు : శివరాత్రి జాగరణ చేసిన భక్తులు శనివారం అధిక సంఖ్యలో శివాలయాలకు వెళ్లి పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని సింగన్న దొరపాలెం బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. పరిసర గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలోని భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఆర్లి గ్రామంలోని స్వయంభు శివాలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు.

నర్సీపట్నంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

బుచ్చయ్యపేట : మండలంలోని బంగారుమెట్ట, దిబ్బిడి, బుచ్చయ్యపేట, రాజాం, నీలకంఠాపురం, గున్నెంపూడి, పంగిడి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

కొత్తకోట: మహా శివ రాత్రి సందర్భంగా కళ్యాణపులోవలో జరుగుతున్న పోతురాజుబాబు, పెద్దింటమ్మ జాతరకు రెండో రోజు శనివారం భక్తులు పోటెత్తారు. జన సందోహంతో పోతురాజుబాబు, పెద్దింటమ్మ ఆలయాలు, జలాశయం పరిసరాలు నిండిపోయాయి. రెండు రోజు లక్ష పైగా భక్తులు హాజరు అయినట్టు ఎండోమెంటు అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్తకోటలో ఉదయం కాస్త రద్దీ ఎక్కువ గా ఉండటంతో తగినన్ని బస్సులు లేక భక్తులు ఇబ్బందులు పడ్డారు. ద్విచక్ర వాహనాలు ఎక్కువగా రావడంతో దారి పొడవునా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పెద్దింటమ్మ ఆలయం లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం పరిసరాల్లో వచ్చిన భక్తులకు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆర్థిక సాయంతో భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించారు. శుక్ర, శనివారాలలో సుమారు లక్షా 50 వేల

కల్యాణపులోవ ఉత్సవాలకు భారీగా తరలి వచ్చిన భక్తులు

మందికి పైగా అన్న సమారాధన చేసినట్టు కమిటీ సభ్యులు, ఎంపిపి పైల రాజు, జి.సత్యదేవ్, గాలి రమణబాబు, కంచిపాటి జగ్గారావు, శీలం కళ్యాణ్ తదితరులు తెలిపారు...

శనివారం రెండవ రోజు చోడవరం మాజీ రాజు, టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి తాతయ్యబాబు, మల్లునాయుడు, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, పూజలు చేశారు.

కొత్తకోటలో వాసవి క్లబ్ న్యూ, వనితా క్లబ్, శ్రీ వీరబ్రమ్మేంద్ర స్వామి శ్రీ సిద్ధి వినాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పులిహోర, మజ్జిగ పంపిణి చేశారు.

ఒపిఎస్‌పై యుటిఎఫ్ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: స్థానిక బాలికల హైస్కూల్, గబ్బాడ హైస్కూల్‌లో ఓపిఎస్‌తో ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలపై యుటిఎఫ్ మండల కన్వీనర్ అనిమిరెడ్డి సాంబమూర్తి ఆధ్వర్యంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ, సిపిఎస్‌ని రద్దు చేయాలని, ఈ విషయాన్ని అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని అధ్యక్షులకు ఉత్తరాలు రాసామన్నారు. సీపీఎస్ రద్దు చేసే పార్టీకి మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటు వేస్తారని తెలిపారు. ఓపిఎస్ పునరుద్ధరించాలని రాష్ట్ర కేంద్రం, తాలుకా కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు చేయడం జరిగిందన్నారు. నాయకులకు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకానిన ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

11న పందూరు వంతెనకు శంకుస్థాపన

ప్రజాశక్తి కోటవురట్ల: ఎన్నాళ్లో వేచిన ఉదయం అన్నట్టు ఎట్టకేలకు పొందూరు వంతెనకు మోక్షం లభించనుంది. గత ప్రభుత్వంలో సుమారు నాలుగు కోట్లతో చేపట్టిన పందూరు వంతెన అసంపూర్తిగా నిలిచి పోవడంతో ఎట్టకేలకు ప్రస్తుత ప్రభుత్వం ఎనిమిది కోట్లు మంజూరు చేసినట్లు మండల వైసీపీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం వంతెన పున:శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వంతెన అసంపూర్తిగా నిలిచి పోవడంతో విద్యార్థులు, రైతులు, గ్రామస్తులు సహా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు .వరాహనది పొంగిన సమయంలో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందేవారు. వంతెన మంజూరైన నిధులు పట్ల గ్రామస్తులు, అధికార పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో ఇటీవల నిర్మాణాలు చేపట్టిన అన్నవరం హెల్త్ సెంటర్, వెంకటాపురం సచివాలయం, రైతు భరోసా, అంగన్వాడి భవనం, రామచంద్రపురం హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, నీలిగుంటలో కమ్యూనిటీ హాల్, బోడపాలెం సచివాలయ భవనం, రైతు భరోసా, చౌడువాడ రైతు భరోసా కేంద్రం సచివాలయం, వైయస్సార్ హెల్త్ సెంటర్, రాజుపేట సచివాలయ భవనం, ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొల్ల బాబురావు, కంబాల జోగులు, సూర్యనారాయణరాజు పాల్గొంటారన్నారు.

వెంకన్నను దర్శించుకున్న డిఇఒ

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్నను డిఇఓ వెంకట లక్ష్మమ్మ దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను ఆమెకు వివరించారు. శనివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

క్రైస్తవుల పాదయాత్ర

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ సౌరీబాబు ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు పాప పశ్చాత్తాప పాదయాత్ర నిర్వహించారు. పెదబొడ్డేపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర గొలుగొండ మండలం పాకలపాడులో ఉన్న మేరీ మాత దేవాలయం వరకు సాగింది. ప్రతీ సంవత్సరం గుడ్ ఫ్రైడే ముందు పాదయాత్ర నిర్వహిస్తామని ఫాదర్ సౌరీబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భేతిరెడ్డి విజయ్‌కుమార్, భేతిరెడ్డి రత్నం పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న క్రైస్తవులు

హాస్టళ్లను సందర్శించిన ఎస్‌ఎఫ్‌ఐ నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: పట్టణంలో ఎస్సీ ఎస్టీ, బీసీ బాలికల వసతి గృహాలను శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని ఆయా వార్డెన్లను కోరారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల ఎస్ఎఫ్ఐ సెక్రెటరీ రాజు, డివిజన్ సభ్యులు జ్ఞానేశ్, రాజేష్ పాల్గొన్నారు.

15న కాంగ్రెస్ బహిరంగసభను జయప్రదంచేయాలి

ప్రజాశక్తి-పెందుర్తి : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీ తలపెట్టిపోయే బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ నాయకులు వేగి దివాకర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దీనికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి ప్రైవేటీకరణ చేయడం, దానికి వైసిపి సహకరించడం సరికాదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రానున్న ఎన్నికల్లో వైసిపి, బిజెపిలకు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చెయ్యడంతో పాటు ప్రత్యేక హోదా కూడా ఇస్తామని రాహుల్‌గాంధీ తెలిపినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని శేరికాండం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొప్పాల ఆదినారాయణ మూడవ వర్ధంతి సందర్భంగా రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన ఇద్దరు విద్యార్థులకు చెరో రూ.1000 చొప్పున అందించారు. ఆదినారాయణ కుటుంబ సభ్యులు తులసి నేతృత్వంలో సర్పంచ్ చెన్నారావు ద్వారా పంపిణీచేశారు.

'లక్కీ అమర్'లో గ్రాడ్యుయేషన్ డే

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవరావు

ప్రజాశక్తి -ములగాడ: స్థానిక పిలకపానిపాలెంలోని లక్కీ అమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యుకెజి, 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములగాడ మండల విద్యాశాఖాధికారి ఎల్.వెంకటరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఎంతో స్ఫూర్తిని నింపుతాయన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ.వాసుదేవరావు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి -ములగాడ : పారిశ్రామిక ప్రాంతం పరిధి కొత్త నక్కవారిపాలెంలోని వైసిపి కార్యాలయంలో 59వ వార్డుకు చెందిన నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యాన వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు, అభిమానులు వైఎసిపిలో చేరారు. సుమారు 100 మందికి పార్టీ కండువాలు వేసి ఆడారి ఆనంద్ కుమార్ వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని నమ్మి వైసిపిలో చేరిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో సమస్యలు, వ్యక్తిగత సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు బద్రీనాథ్, వైసిపి నాయకులు పుర్రె సురేష్, రేవల్ల సత్యనారాయణ, అంగ రాంప్రసాద్, బోగవల్లి నాగభూషణం, లోపింటి రమణ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రతి పేదవానికీ సంక్షేమ పథకాలు అందేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కేకే రాజు తెలిపారు. సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ రజక సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్‌రాజు, సంఘాల నాయకులు కోడూరు సత్యనారాయణ, సత్తిరాజు పెంటారావు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి-సీతమ్మధార : సినీ నటులు కృష్ణ, శోభన్‌బాబు నటించిన చిత్రాలలో గీతాలతో కూడిన సినీ సంగీత విభావరి శనివారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. గాయకులు దిందేటి భూపతి రావు, ఆంజనేయరెడ్డి, వి.రామకృష్ణ, కృష్ణంరాజు, నగరానికి చెందిన గాయనీమణుల స్వర సహకారంతో అనేక గీతాలు ఆలపించారు.

ప్రజా సమస్యలపై ఎన్ఎస్ఎస్ సర్వే

ప్రజాశక్తి -ములగాడ : సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్న మూడు ప్రత్యేక సేవా శిబిరాల్లో శనివారం ఇంటింటి సర్వే చేపట్టారు. జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యాన క్రాంతినగర్‌లో, యూనిట్ -2 ఆధ్వర్యాన ప్రకాష్‌నగర్‌లో, యూనిట్ - 3 ఆధ్వర్యాన త్రినాథపురంలో దాదాపు 3000 కుటుంబాలను 150 మంది వాలంటీర్లు వ్యక్తిగతంగా కలిసి ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలను గుర్తించారు. చాలామంది అర్హులకు పెన్షన్లు అందడం లేదని, దోమలు ఎక్కువగా ఉన్నాయని, నీటి బోర్లు పనిచేయడం లేదని, మంచినీరు ప్రతిరోజు ఒకే సమయానికి ఇవ్వడం లేదని, వృద్ధులు, వికలాంగులు నిరాదరణకు గురవుతున్నారని సర్వేలో విద్యార్థినుల దృష్టికి వచ్చింది. సర్వే మరో రెండు రోజులు కొనసాగనుంది. మధ్యాహ్నం అనేక సామాజిక అంశాలపై సదస్సులు జరిగాయి. యూనిట్-1 శిబిరంలో జాతీయ సేవా పథక కార్యక్రమాలపై ఇపిఎస్.భాగ్యలక్ష్మి, యూనిట్ - 2 ఆధ్వర్యాన పౌష్టికాహారంపై అధ్యాపకులు లక్ష్మీతులసి, లక్ష్మీదేవి, యూనిట్ - 3 ఆధ్వర్యాన సామాజిక సమస్యలపై అంజలీదేవి ప్రసంగించారు. అనంతరం వాలంటీర్లు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు అందరినీ ఆలరించాయి. యూనిట్ -1 కార్యక్రమాలను ఇపిఎస్.భాగ్యలక్ష్మి, యూనిట్ - 2 కార్యక్రమాలను వై.అనసూయాదేవి, యూనిట్ - 3 కార్యక్రమాలను అంజలీదేవి పర్యవేక్షించారు.

విద్యతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలి

పార్కును ప్రారంభిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్

ప్రజాశక్తి -ములగాడ : విద్యతోపాటు ఆటపాటల్లో కూడా పిల్లలు రాణించాలని పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సూచించారు. జివిఎంసి 60వ వార్డు పరిధి శ్రీహరిపురం ఎంఐజి క్వార్టర్స్ ఉడాకాలనీలో కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యాన హెచ్‌పిసిఎల్ సౌజన్యంతో రూ.70 లక్షలతో ఏర్పాటుచేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా షటిల్ కోర్టును, వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నివాసాల మధ్య పిల్లలు, పెద్దలు సౌకర్యార్థం ఇంతటి చక్కని ఆహ్లాదకరమైన పార్కును నిర్మించిన హెచ్‌పిసిఎల్ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. పిల్లలు, పెద్దలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండాలంటే పార్కులు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే చేయడం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, వైఎస్ఆర్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షులు పుర్రె సురేష్, హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్‌ఛార్జి) వి.రతన్‌రాజు, జనరల్ మేనేజర్ జి.కిరణ్‌కుమార్, సిఎస్ఆర్ హెడ్ ఎం.కాళీ, యుఎల్. నరసింహం తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి గీతంలో బయోమెడికల్ డివైజ్ హ్యాక్‌థాన్

ప్రజాశక్తి-విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) సంయుక్త నిర్వహణలో మార్చి 14, 15 తేదీల్లో బయోమెడికల్ డివైజ్ హ్యాకథాన్ (బయోమెడ్ భారత్-2024) నిర్వహిస్తున్నట్లు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దమట్టం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగం అవసరాలను గుర్తించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేయడానికి యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయ స్థాయిలో ఈ హ్యాకథాన్‌ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దేశంలోని గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో ప్రస్తుతం పూర్తి కాలపు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అభ్యసిస్తున్న వారు, పరిశోధక విద్యార్థులు ఈ హ్యాకథాన్ పోటీలలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు.

ఈ నెల 15వ తేదీన జరిగే ఫైనల్‌లో విజేతలను ఎంపిక చేసి ప్రథమ బహుమతిగా రూ.లక్ష నగదును అందజేస్తామన్నారు. తరువాతి స్థానాలలో నిలిచిన వారికి రూ.50వేలు చొప్పున నగదు బహుమతి అందిస్తామని వెల్లడించారు. పూర్తిసమాచారంకోసం http://biomedbharat.gitam.edu.పరిశీలించాల్సిందిగా సూచించారు.

ప్రమాదానికి గురైన వైసిపి నాయకునికి పరామర్శ

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 87 వార్డుకు చెందిన దుగ్గపు దానప్పలు ద్విచక్ర వాహనాన ప్రమాదానికి గురై ప్రస్తుతం గాజువాక హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని వైసిపి గాజువాక సమన్వయకర్త ఉరుకూటి చందు శనివారం ఆయన్ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో 87వ వార్డు వైసిపి నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, మార్పు శేష, బోండా గోవిందరాజులు, ఎస్.సునీల్ అప్పారావు, శ్రీను, సత్యనారాయణ ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 48వ వార్డు పరిధి శ్రీనివాసనగర్, జై భారత్‌నగర్, జవహర్‌లాల్ నగర్‌లో అభివృద్ధి పనులను ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, 48వ వార్డు వైసిపి ఇన్‌చార్జి నీలి రవి పరిశీలించారు. కొండవాలు ప్రాంతంలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మెట్లు తదితర పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి రామారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రుత్తల రాంబాబు, పి.పద్మ, పార్వతి, హేమంత్‌కుమార్, కండిపల్లి శ్రీను, జాన్సన్, జికె.మహేష్, పి.గోపి, గెలాక్సీ శ్రీను, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇల్లు దగ్ధం కావడంతో బోరున విలపిస్తున్న సన్యాసమ్మ

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని నారాయుడుపాలెం గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఎలమంచిలి రవితేజ, సన్యాసమ్మకు చెందిన పూరింటిలో విద్యుత్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో ఇంటి దగ్గర ఎవరూ లేకపోవడంతో రవితేజ ఇల్లు పూర్తిగా కాలిబూడిదైంది. వారి ఇంటికి పక్కనే ఉన్న కొయ్య అప్పారావు పశువులు పాక కూడా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రవిజేత ఇల్లు కొట్టుకోవడానికి చీటీపాట పాడి బీరువాలో దాసుకున్న లక్షా 50 వేల రూపాయలు నగదు, 6 తులాల బంగారు ఆభరణాలు, బీరువా, మంచాలు, గ్యాస్ బండ, స్టవ్, బట్టలు, తిండిగింజలు, గృహోపకరణాలు అగ్నికి ఆహుతయ్యాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడి బాధితులు కుటుంబం లబోదిబోమని విలపిస్తున్నారు. రవితేజ కుటుంబాన్ని పశువుల పాక బాధితుడు అప్పారావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కూండ్రం గ్రామంలో శనివారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాదంలో వరి కుప్ప దగ్ధమైంది. గ్రామానికి చెందిన జామి ఈశ్వరరావు అనే రైతు పాక దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో 20వేల రూపాయల విలువైన వరి కుప్ప దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు. స్థానికులు పరిసరాలకు అగ్ని ప్రమాదం వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ అధికారులకు ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేశారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి -చింతూరు : కల్లేరు నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న గన్నవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శనివారం బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం... కూనవరం మండలంలోని అభిచర్ల గ్రామానికి చెందిన రవ్వ శివకుమార్ తన సోదరుడు భద్రయ్య కలిసి బైక్‌పై చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న తన బంధవులను కలిసేందుకు వెళ్తున్నారు. కళ్లేరు నుండి విజయవాడ వైపు వెళుతున్న గన్నవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న రవ్వ శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వ్యకిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి భీమిలి జోన్ వలందపేట రామాలయం వెనుక పేకాట శిబిరంపై భీమిలి పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా దాడిచేశారు. సిఐ డి.రమేష్‌తో పాటు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ భరత్‌కుమార్, భీమిలి ఎస్ఐ జి.హరీష్, సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.52,380, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వస్తున్నారని గమనించి ఒకరు పరారయ్యారు. ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పల్లా శ్రీనివాసరావు తదితరులు

'కలలకు రెక్కలు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మహిళల అభ్యున్నతికి కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రూపొందించిన సందర్భంగా శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో పోస్టర్‌ను పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలుగు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సాధికారత దిశగా నడిపించాలనే ఆలోచనతో కలలకు రెక్కలు పథకాన్ని టిడిపి, జనసేన పార్టీలు తీసుకువచ్చాయన్నారు. ఉన్నత చదువులు కోసం మహిళలు తీసుకొనే రుణాలకు కలలకు రెక్కలు పథకం ద్వారా ష్యూరిటీతోపాటు వడ్డీని చెల్లిస్తారని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడం వల్ల అనేక మంది మహిళలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళల ఉన్నత చదువుకు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే ష్యూరిటీగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గణగళ్ల సత్య, దక్షిణ నియోజకవర్గం అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, ఉత్తర నియోజకవర్గం అధ్యక్షురాలు తోటా శ్రీదేవి, తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు పల్లా ఉమారాణి పాల్గొన్నారు.

లిబరేషన్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి- అనకాపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ పోటీ చేస్తుందని, తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పిఎస్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లిలో శనివారం జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోతున్న ఎన్నికలలో అనకాపల్లి జిల్లాలో మూడు ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించినట్లు తెలిపారు. భారత దేశ అస్తిత్వానికే ప్రమాదకరంగా మారిన బిజెపి మోడీ ఫాసిస్టు సర్కార్‌ను, దానికి దాసోహమైన రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ పదేళ్ల పాలనలో గత 45 సంవత్సరాలుగా ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందన్నారు. ఒక వైపున దేశ సంపదను తన కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ మరొకవైపున దేశంలో మత విభజన తీసుకువస్తున్నారని ఆరోపించారు. ఇది దేశానికి, రాజ్యాంగం మౌలిక అస్తిత్వానికి ప్రమాదకరమన్నారు. లిబరేషన్ పార్టీ పోటీలో లేని చోట వామపక్ష అభ్యర్థులను, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వలస కార్మికుల జాతీయ సదస్సుకు ప్రకాశరావు



ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇండియన్.సోషల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 16 వరకు వలస కార్మికుల సమస్యలు - నివారణ - సూచనలు అన్న అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనిలో పాల్గొన వలసిందిగా విశాఖ నగరానికి చెందిన నరవ ప్రకాశరావుకు ఆహ్వానం అందింది. ప్రకాశరావు బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శిగా, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శిగా, బాలల హక్కుల పరిరక్షణ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారు. పై సదస్సు అంశంపై ఆయన వ్యాసం సమర్పించనున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సుమారు 65 మంది ఆ సదస్సులో పాల్గొనున్నారు. నగరానికి చెందిన స్వాంతన సంస్థ ప్రతినిధి ప్రజ్ఞాన్ కుమార్ కూడా పాల్గొననున్నారు.

మోసకారి బిజెపితో పొత్తా ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో 2024 ఎన్నికలను ఎదుర్కోడానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కేంద్రంలోని బిజెపితో పొత్తు కుదుర్చుకోవడం ఉత్తరాంధ్ర అంతటా శనివారం హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రం కోసం రాజకీయ యుద్ధం చేయాల్సిన బిజెపితో చంద్రబాబు పొత్తుకు పూనుకోవడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లోనూ ఆందోళన నెలకొంది. ఇది ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ఎలాంటి రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందో చూడాల్సిందేనని ఆ పార్టీ శ్రేణులే బాహాటంగా చెబుతున్నాయి.

వైజాగ్ స్టీల్‌పాంట్ ప్రైవేటీకరణను జగన్ ఆపలేకపోయాడంటూ ఇటీవల కాలం వరకూ ఆరోపించిన టిడిపి అధినేత చంద్రబాబు.. ఆ పార్టీ నేతలు, జనసేన అదినేత పవన్ కల్యాణ్ ఇప్పుడేమైనా ఆపడానికి హస్తినలో హామీ తెచ్చారా ? అనే అంశంపై విశాఖ కార్మికవర్గం, ప్రజల్లో తాజా చర్చరేగుతోంది. బిజెపి - టిడిపి అలాగే జనసేన ఉమ్మడి రాజకీయ కార్యాచరణ ఏమిటి ?, బిజెపితో పొత్తు కోసం ఎలాంటి షరతులను అంగీకరించి వచ్చారు ? ఎలాంటి హామీలు పొందారు ? అన్న వివరాలు తెలియాల్సి ఉంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం, లేనిపక్షంలో 100 శాతం వ్యూహాత్మక అమ్మకం కోసం మూడేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రతిపాదనను విశాఖ కార్మికవర్గం, ఎపి ప్రజలంతా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. 2011లో ఎపి విభజనకు పార్లమెంట్ వేదికగా అంగీకరించిన ప్రధాన పార్టీలు రాష్ట్రానికొచ్చి విభజన అన్యాయం అంటూ గొంతు చించుకుని ఆందోళనల్లో పాల్గొన్నట్లుగానే స్టీల్‌ప్లాంట్ విషయంలోనూ డ్రామాలు ఆడుతున్నాయని ప్రజలకు అర్థం కాకుండా ఉంటుందా ? బిజెపితో రాజకీయంగా పొత్తులైనా, సహకారమైనా ఎపిలోని పార్టీలు ఇక్కడి ప్రాంత ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉండక్కర్లేదా ? అన్నది ప్రశ్న. రైల్వే జోన్ ఇస్తున్నట్లు స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ 2017లో విశాఖలో ప్రకటించి ఇప్పటికి ఎనిమిదేళ్లు గడుస్తున్నా ఒక్క ఇటుక కూడా విశాఖలో జోన్ పనుల కోసం పేర్చలేదు. ఈ అంశాల ప్రస్తావన బిజెపి పెద్దలతో చర్చల్లో వచ్చినా బాబు మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికలు వస్తున్నప్పుడైనా ప్రధాన రాజకీయ పార్టీలు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు, మెట్రో రైలు, ఇంకా విభజన హామీలపై నోరువిప్పాల్సి ఉన్నా ఆ సమస్యలపై వారి స్పందన నానాటికీ తీసికట్టుగా ఉంది. అసలు పొత్తు సందర్భంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే హామీలు పొందారా ? లేదంటే బిజెపి పెట్టిన షరతుల్లో ఒకటైన స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మద్దతు ఇచ్చి వచ్చారా ? అన్నది తేలాల్సి ఉంది.

దేశంలో ఎపి అగ్రగామి ఎలా అవుతుంది ?

దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకే బిజెపితో ఎన్నికల పొత్తు పెట్టుకుంటున్నట్లు టిడిపి అధినేత చంద్రబాబు తాజాగా ప్రకటించడం చూస్తే బిజెపి దేశం కోసం ధర్మం కోసం అని చెబుతూ దేశ, విదేశీ కార్పొరేట్లకు ప్రజల ఆస్తులు, సంపదలను కట్టబెట్టడంలాగ ఈ ప్రకటన ఉంది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో లేకుండా ఎపి అగ్రగామి ఎలా అవుతుంది ? రైల్వే జోన్ లేకుండా, పోలవరం రాకుండా, మెట్రో రైలుకు విశాఖ నోచుకోకుండా అగ్రగామిగా మారడం సాధ్యమా ? అన్న ప్రశ్నలు ఉత్తరాంధ్ర నుంచి వినిపిస్తున్నాయి.

తూర్పులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎంవిపి.కాలనీ అంజయ్య నగర్‌లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పట్టాభి రామ్ ప్రచారం నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా వెలగపూడి రామకృష్ణబాబును, ఎంపీ అభ్యర్థిగా మతుకుమిల్లి శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, పూసపాటి రాజు, కళావతి, వీర స్వామి, శ్రీను, కోదండ, నరేంద్ర, వాసు, దేముడు బాబు, తదితరులు పాల్గొన్నారు. టిడిపిని గెలిపించాలని నినాదాలు చేశారు.

పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



సీమాంత వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సత్యవతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వాలు అందించే పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి అన్నారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లలలో మానసిక ఉల్లాసం కోసం ఆటలు తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతోనే అనకాపల్లి జిల్లాలో గల 52 అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువుల కోసం ఎంపీ నిధుల నుండి రూ.21.94 లక్షలు కేటాయించామని, ఒక్కో కేంద్రానికి రూ.42 వేలు విలువైన ఆట వస్తువులు మంజూరు చేశామని చెప్పారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దిలీప్ కుమార్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి, ప్రాజెక్ట్ డైరెక్ అనంతలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అభయ హస్తం యాప్ ఆవిష్కరణలో పాల్గొన్న రాకేష్ రెడ్డి

ఇందిరమ్మ అభయ హస్తం యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇందిరమ్మ అభయ హస్తం యాప్‌ను కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర ఇన్చార్జి పి.రాకేష్ రెడ్డి శనివారం మేఘాలయ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ అభయ హస్తం పథకం కింద రైస్ కార్డుగల పేదకుటుంబాలకు రూ.5 వేలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు ప్రజలను కలిసి ఈ యాప్ డౌన్‌లోడ్ చేయిస్తారన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతపూర్‌లో ఖర్గే ప్రకటించిన మొదటి డిక్లరేషన్ కింద ఈ యాప్ రూపకల్పన చేశారన్నారు. తిరుపతిలో ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటన చేసిన మోడీ మాట తప్పారని విమర్శించారు. విశాఖలో ఈ నెల 15న జరిగే సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టీల్‌ప్లాంట్ పోరాటానికి సంఘీభావంగా మద్దతు ప్రకటిస్తారన్నారు. రైల్వే జోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కోసం కూడా కాంగ్రెస్ పోరాటం సాగిస్తుందన్నారు. రాష్ట్రంలో ఈ నెల 20లోగా అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షులు గొంప గోవిందరాజు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ మేనిఫెస్టో వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ నేతలు రామారావు, వి.శ్రీనివాసరావు, బుకారి మహ్మద్, అబిత, ఎం.లక్ష్మి, ఎస్.చలమాబాయి పాల్గొన్నారు.

1073వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలేదీక్షలు శనివారం నాటికి 1073వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి జిల్లా నాయకులు కె.సత్యాంజనేయ, మత్స్యకార సంఘం నాయకులు వాసుపల్లి నల్లయ్య, అబ్దుల్ రజాక్, లక్ష్మణ్, ఒ.వీర్రాజు, ఎంఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోటింగ్ బ్రిడ్జిపై పూర్తి స్థాయి విచారణ చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విఎంఆర్‌డిఎ నిధులు రూ.కోటీ 60 లక్షల భారీ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రచార ఆర్భాటంతో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జ్ విశాఖ తీరంలో ముక్కలు ముక్కలుగా విడిపోయి చెల్లాచెదురైన పరిస్థితిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి, నిజానిజాలు విశాఖ ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు జిల్లా కలెక్టర్‌కు పంపిన లేఖలో విజ్ఞప్తి చేశారు. రామకృష్ణా బీచ్‌లో ఏర్పాటు చేసిన ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి ఇప్పటికే 100 మీటర్ల పొడవైన ముక్కగానూ, టి జంక్షన్ వ్యూ పాయింట్ మరో ముక్కగానూ సముద్రంలో తేలియాడుతున్నాయన్నారు. తాజాగా ఇది మరో మూడు ముక్కలైందని వార్తలు వస్తున్నాయన్నారు. అసలు ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఉందా ? లేక ఎవరైనా ఒత్తిడి చేస్తే నిర్మాణం తలపెట్టారా ? ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టరు ఇంతవరకు ఎటువంటి ప్రకటనా చెయ్యకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.

ఓలాలో తగ్గింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్ 1 స్కూటర్ పోర్ట్‌ఫోలియోపై మార్చి నెలలో రూ.25 వేల వరకు తగ్గించిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఈ అవకాశం ఈ నెలాఖరు వరకూ ఉందని నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు. వాహన రంగ విద్యుద్దీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడం కోసం, అన్ని అడ్డంకులను అధిగమించడం కోసం ఈ చర్యకు ఏర్పాట్లు చేశారన్నారు. మార్చి నెల తర్వాత ధరలో మార్పు ఉండవచ్చునని తెలిపారు.